పంటలకు మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలి

- కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె
- పెద్దసంఖ్యలో పాల్గొన్న కార్మికులు

నగరంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మెంట్రాజ్‌పల్లి రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ, కిసాన్ మోర్చా నాయకులు

కోటగిరి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 16 : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాల్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కర్షక, కార్మిక విధానాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త బంద్ జిల్లాలో విజయవంతమైంది. పలు చోట్ల కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఇందల్వాయి ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి ఆకుల పాపయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, ఆటో డ్రైవర్లు రాస్తారోకో నిర్వహించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లిలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో పాల్గొని తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.

జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ, ఏఐఎస్బీ, ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్‌లో కోతను విరమించుకోవాలన్నారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బోధన్‌లో ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మాక్లూర్ మండలంలోని మానిక్‌బండార్ చెక్క వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. బాల్కొండలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో పాల్గొని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. భీమ్‌గల్ మండలంలోని అన్ని గ్రామాల కారోబార్లు, జీపీ సిబ్బంది, కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నవీపేటలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

బోధన్‌లో కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

ఆర్మూర్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

భీమ్‌గల్‌లో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

ఈవీఎంల పనితీరుపై మాక్‌పోల్

మాక్‌పోలింగ్‌లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

కంఠేశ్వర్, ఫిబ్రవరి 16 : జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియలో భాగంగా శుక్రవారం మాక్ పోల్ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి మాక్‌పోల్ ప్రక్రియను పరిశీలించారు. కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్‌పోల్ చేపట్టారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

ఇంగ్లిష్ ప్రాక్టికల్‌కు 286 మంది గైర్హాజరు

ఖిల్లీవాడి, ఫిబ్రవరి 16 : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌ను శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో మొత్తం జనరల్, వొకేషనల్ విద్యార్థులు 17,367 హాజరుకావాల్సి ఉండగా.. 17,081 మంది విద్యార్థులు హాజరయ్యారని.. 286 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ తెలిపారు.

పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సు

రుద్రూర్, ఫిబ్రవరి 16 : మండలకేంద్రంలోని పోస్టాఫీస్‌లో పోస్టల్ పథకాలపై సిబ్బంది శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడాదికి రూ.555 చెల్లిస్తే రూ.10 లక్షల హెల్త్ ప్లస్ ఎక్స్‌ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్, రూ.755 చెల్లిస్తే రూ.15 లక్షల హెల్త్ ప్లస్ ఎక్స్‌ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్సు వర్తిస్తుందని తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సున్న వారు అర్హులని తెలిపారు.

షబ్బీర్ అలీ, మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఘన స్వాగతం

ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కంఠేశ్వర్, ఫిబ్రవరి 16 : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీగా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి శుక్రవారం జిల్లాకు వచ్చారు. మాధవనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ప్రగతినగరోని మున్నూరుకాపు సంఘంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి, వారికి గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు.

నేడు వ్యవసాయ యంత్రాల ప్రదర్శన

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 16:నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ యంత్రాల ప్రదర్శన ఉంటుందని మండల వ్యవసాయాధికారిణి దేవిక శుక్రవారం తెలిపారు. 30 మంది ఉత్తమ గ్రామీణ ఆవిష్కర్తలు 30 వినూత్న యంత్రాలను ప్రదర్శిస్తారని, రైతులు పాల్గొన్నాలని కోరారు.

సంక్షిప్తంగా..

- ఇందల్వాయి, ఫిబ్రవరి 16 : మండలకేంద్రంలో ఇటీవల నిర్మించిన డబుల్ బెడ్‌రూముల వద్ద బోరు మోటరు తవ్వకం పనులను ఎంపీటీసీ సుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. సుమారు 50 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూంలు నిర్మించి ఇవ్వగా.. వారికి నీటి ఎద్దటి లేకుండా బోరు మోటరును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
- కోటగిరి, ఫిబ్రవరి 16 : మండలంలోని హంగర్గాఫారంలో ఉమ్మడి కోటగిరి మండల ప్రత్యేకాధికారిణి నందకుమారి శుక్రవారం పర్యటించారు. పైప్‌లైన్లకు లీకేజీలు లేకుండా చూడాలని సూచించారు. వేసవి వస్తున్న నేపథ్యంలో నీటి ఎద్దటి లేకుండా చూడాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు.
- బీమ్‌గల్, ఫిబ్రవరి 16: బడాభీమ్‌గల్, పెద్దమ్మకాడి తండా, సికింద్రాపూర్, గోన్‌గొప్పుల గ్రామాల్లో ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనులు, తాగునీటి సౌకర్యాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. ఎంపీవో గంగామోహన్, ఏపీఎం నర్సయ్య, ఎంపీటీసీలు, జీపీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.
- బోధన్ రూరల్, ఫిబ్రవరి 16: హందాపూర్ సహకార సంఘం చైర్మన్ గిర్దావర్ గంగారెడ్డిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ శుక్రవారం జిల్లా అధికారి సత్యనారాయణరావుకు డైరెక్టర్లు వినతిపత్రాన్ని అందజేశారు. సహకార సంఘం చైర్మన్ గిర్ధవార్ గంగారెడ్డిపై ముగ్గురు డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటిస్తూ తీర్మానాన్ని అందించారు.
- భీమ్‌గల్, ఫిబ్రవరి 16: మండలంలోని జాగిర్యాల్‌కు చెందిన గడాల ప్రసాద్ జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను శుక్రవారం అందజేశారు. హెచ్ఎం ఆమేటి కళావతి ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.
- ఏర్గట్ల, ఫిబ్రవరి 16: స్థానిక ఎంపీడీవోగా ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కర్నె రాజేశ్ ఇటీవల బదిలీపై కామారెడ్డి జిల్లాకు వెళ్లారు.
- నవీపేట, ఫిబ్రవరి 16: కమలాపూర్, కోస్లీ, నవీపేట, యంచ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం(నేడు) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ జి.సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.
- రెంజల్, ఫిబ్రవరి 16: రెంజల్, నవీపేట మండలాల ఇన్‌చార్జి ఎంఈవోగా గణేశ్‌రావు కులకర్ణిని నియమిస్తూ డీఈవో దుర్గాప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం విద్యావనరుల కేంద్రంలో గణేశ్‌రావు కులకర్ణి బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పీఆర్టీయూ మండల నాయకులు సన్మానించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.
- మాక్లూర్, ఫిబ్రవరి 16: జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కోయేడి నర్సింహులు, మండల కన్వీనర్ బోడ ప్రమోద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నచ్చిన సైంటిస్ట్, జీవపరిణామం, శాస్త్రీయ దృక్పథం మానవ పరిణామ క్రమం అంశాల్లో ఒకదానిపై మాట్లాడాలని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి16: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లీవింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రుల ఔనత్యాన్ని తెలియజేయడానికి ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ముత్తు తెలిపారు.

అధికారులకు సన్మానం

ధర్పల్లి/ ఇందల్వాయి/ వర్ని/ మోస్రా (చందూర్)/కోటగిరి, ఫిబ్రవరి 16 : ధర్పల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణను ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి శుక్రవారం సన్మానించారు. ఇందల్వాయి ఎంపీడీవో రాములునాయక్ బదిలీపై ముథోల్ వెళ్తున్న సందర్భంగా ఎంపీపీ రమేశ్‌నాయక్, మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వర్ని తహసీల్దార్‌గా మోతీసింగ్, పొతంగల్ తహసీల్దార్‌గా మల్లయ్య బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న నారాయణను సన్మానించారు. మోస్రా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఇందల్వాయి మండలం మల్లాపూర్ మాజీ సర్పంచ్ లోలం సత్యనారాయణను డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు సన్మానించారు. చందూర్ మాజీ సర్పంచ్ కర్లం సాయారెడ్డిని జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బంది శుక్రవారం సన్మానించారు.

కస్తూర్బా పాఠశాల పరిశీలన

రుద్రూర్, ఫిబ్రవరి 16 : మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జడ్పీటీసీ సభ్యుడు నారోజి గంగారాం, ఎంపీడీవో సురేశ్‌బాబు, నాయకులు శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి బోధన, మధ్యాహ్న భోజనం గురించి, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట్ల గంగారాం పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Mohd Riyaz S/o Biyabani**, Aged 34 Yrs, Occ:Business, R/o H.No.5-10-220, Police Line, Yellammagutta, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Part of Open Plot No.4, towards southern side, measuring (110.08) Sq. Yds or 92.03 Sq.Mtrs out of total area 220.13 Sq.yds as per Layout (TLP) No.17/2021/DTCPO/Nzb,C.No.53/2021/DTCPO/Nzb, approved by the District Town & Country Planning Officer, Nizamabad being part of the land comprised in Sy No.90/@2 of Dichpally Village shivar situated at Sitaram Nagar Colony Dichpally Village, Dichpally Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Dichpally Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No.7581/2023, Dtd. 26.06.2023 SRO Nizamabad Rural).**Bounded by North** ::Remaining part of same plot No.4 of vendors sold to Mohammed Tajuddin, **South ::** Plot No.5 **East::** Plot No.19, **West ::** 33-0" wide road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower: **Masam Madhusudhan S/o Rajaiah**, Age 38 Yrs, Occ: Business, R/o H.No.2-47, Babapur (V) Bheemgal (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The Open plot lies in Survey No.1342 and in 11th Block admeasuring total site area 52'- 6" X 10'-0" = 525.00 Sq.fts or 58.33 Sq. Yds equal to 48.77 Sq.Mtrs situated at Bhemgal Village and Mandal, Nizamabad District, within the limits of Municipality Bheemgal, under the registration of Regn. Sub Dist. Bheemgal and Dist.Regn. Nizamabad (Subject matter to the Regd.Sale deed Doct No.2126/2018 Dtd.14.06.2018) **Bounded as below.** (As per Regd. Document) **North:** Plot of Vendee, **South:** Plot of Vendor, **East:** 21-0" wide road, **West:** Place of Polsani Gangaram

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆత్మహత్యలపై స్పందించాలి

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 16 : ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థుల ఆత్మహత్యలపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినులు, మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ హాస్టల్‌లో ఆత్మహత్యలపై సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క విచారణ చేయించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించాలి

ఇందల్వాయి, ఫిబ్రవరి 16: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. జాతీయ రహదారి వారోత్సవాల్లో భాగంగా టోల్ గేట్ వద్ద వ్యాపార సముదాయాల యాజమాన్యంతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 16 : జిల్లాలోని పలు ఆలయాల్లో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తర తిరుపతి క్షేత్రంలో సూర్యనారాయణ విగ్రహానికి క్షీరాభిషేకం, అర్చన చేశారు. రథోత్సవం నిర్వహించారు. బ్రహ్మపురి చక్రంగుడిలో సూర్యప్రభ వాహనంతో పాటు ఇతర వాహనాలపై స్వామి వారిని ఊరేగించారు. జెండా బాలాజీ ఆలయంలో ఉత్సవమూర్తులను గోల్‌హనుమాన్ వరకు ఊరేగించారు. నీలకంఠేశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా నమక చమక రుద్రాభిషేకాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లా ధర్మప్రచార పరిషత్ శాఖ ఆధ్వర్యంలో శివాజీనగర్ రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించారు. రథసప్తమి ప్రాశస్త్యాన్ని యోగా రామచంద్రం, ఆర్గనైజర్ వీఎస్ఆర్ మూర్తి వివరించారు.

చక్రంగుడిలో సూర్యవాహన సేవలో పాల్గొన్న భక్తులు

నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సాయిబాబాగౌడ్

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

రెంజల్, ఫిబ్రవరి 16: మండలంలోని బాగేపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.5లక్షల 55వేల 555 నగదును బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అగంటి సాయిబాబాగౌడ్ శుక్రవారం అందించారు. గ్రామంలో విరాళాలతో నిర్మిస్తున్న రామాలయం పక్కనే హనుమాన్ మందిరం నిర్మించేందుకు ముందుకు వచ్చిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అగంటి సాయిబాబా గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీడీవో శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ సాయాగౌడ్, వైస్ చైర్మన్ గోపాల్‌కు నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ పాముల సాయిలు, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, చిన్న పొచయ్య, గోపి పాల్గొన్నారు.

సరిహద్దు సమస్య పరిష్కరించాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న జాన్కంపేట్ గ్రామస్తులు

వేల్పూర్/ఆర్మూర్ టౌన్, ఫిబ్రవరి 16: మండలంలోని జాన్కంపేట్, పచ్చలనడ్కుడ గ్రామాల మధ్య నెలకొన్న వాగు సరిహద్దు సమస్యను పరిష్కరించాలని కోరుతూ జాన్కంపేట్ గ్రామస్తులు శుక్రవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కొంతకాలంగా రెండు గ్రామాల మధ్య నెలకొన్న సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్య పరిష్కారానికి ఈనెల 14న ఏడీ వివాద స్థలాన్ని కొలతలు తీసేందుకు వచ్చారని, స్థానిక అధికారులు ఆయనకు సహకరించకపోవడంతో ఏడీ తిరిగి వెళ్లిపోయారని పేర్కొన్నారు. ఆర్డీవో వినోద్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలకు చేయూత

మాక్లూర్, ఫిబ్రవరి16: అమ్రాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి కుళాయిలను దాత ఉదయ్‌భాస్కర్ తల్లిదండ్రులు సుజాత శ్యాంసుందర్‌రావు దంపతులు శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కేంద్రానికి చెందిన ఉదయ్‌భాస్కర్ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన స్నేహితుడు పవన్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్న ఉదయ్‌భాస్కర్ రూ.లక్ష విరాళం గతంలో ఇచ్చారు. ఈ డబ్బులతో పాఠశాలలో తాగునీటి కుళాయిలు, వాష్ ఏరియాకు ప్లాట్‌ఫాం నిర్మించారు. మరుగుదొడ్లు, టాయిలెట్లు మరమ్మతులు చేశారు. వీటిని శుక్రవారం ప్రారంభించారు. దాత తల్లిదండ్రులు సుజాత శ్యాంసుందర్‌రావు దంపతులను ఉపాధ్యాయులు, అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేశ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుళాయిలను ప్రారంభిస్తున్న సుజాత, శ్యాంసుందర్‌రావు

రథసప్తమి సందర్భంగా ఆలయాల్లో పూజలు

కమ్మర్‌పల్లి/ రెంజల్/నందిపేట్, ఫిబ్రవరి16: రథసప్తమి సందర్భంగా కమ్మర్‌పల్లి మండలం హాసకొత్తూర్‌లో శుక్రవారం లక్ష్మీ, జగదాంబ అమ్మవారి ఆలయంలో మహాయజ్ఞం, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో వేంకటేశ్వర కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. యజ్ఞం, అన్నదాన కార్యక్రమం, జాతర, సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకీ సేవను నిర్వహించారు. నందిపేట్ మండలంలోని శాపూర్‌లో రథసప్తమి వేడుకలను నిర్వహించారు. సీతారాములు, లక్ష్మణ, హనుమాన్ విగ్రహాలను ఊరేగించారు.

అనుమతి లేకుండా కొనసాగుతున్న మదర్సాను మూసివేయాలి

వేల్పూర్, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలో అనుమతి లేకుండా కొనసాగుతున్న మదర్సా పాఠశాలను వెంటనే మూసివేయాలని కోరుతూ శుక్రవారం వేల్పూర్‌లోని వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మదర్సాలో సంఘ విద్రోహ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.

భక్తుల ఇంటివద్దకే సమ్మక్క- సారలమ్మ ప్రసాదం

బోధన్, ఫిబ్రవరి 16: తెలంగాణ ప్రాంతంలో పేరుగాంచిన సమ్మక్క- సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు నేరుగా అమ్మవార్ల ప్రసాదాన్ని ఇంటికి అందించేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టిందని బోధన్ ఆర్టీసీ డీఎం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. అవసరమున్న వారు బోధన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ కార్గో కేంద్రంలో ప్రసాదం కోసం బుకింగ్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ప్రసాదం బుకింగ్ చేసుకునే భక్తులు 90142955398 నంబరును సంప్రదించాలని డీఎం సూచించారు. బోధన్ డిపో పరిధిలోని బోధన్, వర్ని, రుద్రూర్, ఎడపల్లి, సాలూరా, పోతంగల్, కోటగిరి మండలాలకు చెందిన భక్తులు ప్రసాదం కావాలనుకుంటే ఫోన్ చేసి రూ.299 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రసాదం కోసం ఈనెల 25వ తేదీలోగా బుకింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థినిలకు ఆర్థిక ప్రోత్సాహం

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 16: ఉప్లూర్ జడ్పీహెచ్ఎస్ నుంచి